7వ తరగతి - పాఠాల వివరాలు తెలుగు (ద్వితీయ భాష)

| క్ర.సం. | ప్రధానాంశం | ప్రక్రియ | పాఠం వివరాలు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1. | సంసిద్ధతా పాఠాలు | చిత్రకథలు, వర్ణమాల, గుణింతాల పట్టికలు, పదజాల పట్టికలు | • పంచతంత్రంలోని కథలలాంటి చిత్రకథలు, వర్ణమాల ఆధారంగా సరళపదాలను చదువడం, రాయడానికి చెందిన అభ్యాసాలు ఉండాలి.<br>• గుణింతాల పట్టిక, గుణింతపదాల పట్టికను ఇవ్వాలె.<br>• గుణింత పదాలను చదువడం, రాయడానికి చెందిన అభ్యాసాలు ఉండాలె. | • జూన్, జూలై మాసాలలో వీటిని నిర్వహించాలె. |
| 2. | వర్ణమాల పునఃశ్చరణ | అభినయ గేయం | • పతంగి చేయడం దాన్ని ఎగురవేయడానికి సంబంధించిన అభినయ గేయం. | • వర్ణమాలతో ఏర్పడే సరళ పదాలను చదువడం, రాయడానికి సంబంధించిన అభ్యాసాలు ఉండాలె. |
| 3. | గుణింతాల పునఃశ్చరణ | అభినయ గేయాలు | • వినాయక చవితి పండుగ, మేడారం జాతరకు సంబంధించిన అభినయ గేయాలు | • గుణింత పదాలు చదువడం, రాయడానికి సంబంధించిన అభ్యాసాలు ఉండాలె. |
| 4. | ఒత్తుల పదాలు | అభినయగేయాలు, కథ పొడుపు కథలు - సామెతలు | • పిల్లలకు పరిచయం ఉన్న పండుగలు, ప్రయాణ సాధనాలు, కుటుంబ సభ్యులు, తినుబండారాలు మొదలగు వాటికి చెందిన గేయాలు, కథలు, మొదలగునవి. ఉదా: బస్సు, లడ్డు, తల్లి, ముగ్గులు, బతుకమ్మ, బజ్జీలు, కొబ్బరి మొదలగునవి. | • ఒత్తుల పదాలను చదువడం, రాయడం చేయగలగాలె. |
| 5. | దేశభక్తి | గేయం | • దాశరథి కృష్ణమాచార్య రాసిన "పిల్లల్లారా పాపల్లారా" గేయం | • భాషా సామర్థ్యాలకు అనుగుణంగా అభ్యాసాలు ఉండాలె. |
| 6. | తెలంగాణ రాష్ట్రం | చిన్న వ్యాసం | • తెలంగాణ రాష్ట్ర అవతరణ గురించి, అధికారిక చిహ్నాలను వివరించేలా పాఠం ఉండాలి. | • విరామ చిహ్నాలలో (.) చుక్క, కామా(,) ప్రశ్న గుర్తులను(?) పరిచయం చేయవలె. |
| 7. | హాస్యం | చిత్రకథ | • పరమానందయ్య శిష్యుల కథ. ఉదా: గురువుగారు బండి ప్రయాణం. | • ఏకవచనం, బహువచనాలను పరిచయం చేయాలె.<br>• నామవాచక, సర్వనామాల పరిచయం. |
| 8. | తెలంగాణ దర్శనీయ స్థలాలు (చదువండి తెలుసుకోండి) | సంభాషణ | • పిల్లలు - ఉపాధ్యాయుల మధ్య తెలంగాణ దర్శనీయ స్థలాల సంభాషణ. | • ముందు కవర్ పేజిలోపలి వైపు తెలంగాణ వైభవానికిచెందిన గేయం "తీయ తేనియ సోన నా తెలంగాణ వీరచరితల కోన నా తెలంగాణ". వెనుకవైపు కవర్ పేజి లోపల తెలుగు వారాలు, తిథులు, మాసాలు, ఋతువుల వివరాలు ఇవ్వాలి |